క్లుప్తంగా

పోస్టర్ విడుదల



మక్తల్: హత్‌సే హత్ జోడో యాత్ర ఈ నెల 26 నుంచి చేపట్టనున్న సందర్భంగా మంగళ వారం మక్తల్ పట్టణంలో కాంగ్రెస్ జిల్లా అధ్య క్షుడు వాకిటి శ్రీహరి పోస్టర్లు విడుదల చేశారు. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో యాత్రను విజయవతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఐ పోలీస్‌చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ నాగన్న, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశువుల ఆస్పత్రి

అమరచింత: మండలంలోని మస్తీపురంలోని పశువుల ఆస్పత్రి వినియోగానికి నోచుకోకపో వడంతో భవనం శిథిలావస్థకు చేరింది. అమర చింత మండల ప్రధాన పశువుల ఆస్పత్రికి అనుసంధానంగా ఉన్న సబ్‌సెంటర్ కొన్నేళ్లుగా మరుగున పడింది. ఆస్పత్రి నిర్వహణ చూసు కోవడానికి కాంపౌండర్ సైతం నియమించక పోవడం, డిప్యూటేషన్‌పై పశుసిబ్బంది ఇతర ప్రాంతాలకు బదిలీ కావడంతో ఇక్కడి పశు సబ్‌సెంటర్ పూర్తిగా నిరుపయోగంగా మారిం ది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆస్పత్రి భవనం శిథిలావస్థకు చేరకుండా చర్యలు తీసు కొని, పశువైద్య సిబ్బందిని నియమించాలని పాడి రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

కంటి వెలుగుపై మాక్ డ్రిల్

కోయిల్‌కొండ: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీడీఓ జయరా ములు అన్నారు. మంగళవారం మండలంలోని కొత్లాబాద్ పీహెచ్‌సీలో కంటి వెలుగుపై మాక్ డ్రిల్ నిర్వహించారు

మహమ్మదాబాద్: మండల కేంద్రంలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణపై అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కార్యక్రమంలో వైద్యాధికారి, సర్పంచ్, ఎంపీటీసీలు, తద తరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు వరుస సెలవులు

దేవరకద్ర: మండల కేంద్రంలోని మార్కెట్‌కు సంక్రాంతి పండుగ సందర్భంగా వరుసగా సెలవులు ఇచ్చారు. శనివారం నుంచి మంగళ వారం వరకు నాలుగు రోజుల పాటు మార్కె ట్‌లో ఎలాంటి లావాదేవీలు జరగలేదు. మూడు రోజులు పండుగ సెలవులతో పాటు మరో రోజును అదనంగా సెలవుగా ఇచ్చారు. దేవరకద్ర మార్కెట్‌లో పనిచేసే హమాలీ బోయ ఆంజనేయులు మంగళవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తు బుధవారం మార్కె ట్‌ను బంద్ చేస్తున్నారు. మార్కెట్‌లో ఎలాంటి లావాదేవీలు జరగవని అధికారులు ప్రకటన జారీ చేశారు.

ఎమ్మెల్యే పరామర్శ

దేవరకద్ర: మండలంలోని గూరకొండలో బీఆ ర్ఎస్ నాయకుడు వెంకట్రాములు తల్లి మృతి చెందడంతో మంగళవారం ఎమ్మెల్యే ఆల వెం కటేశ్వర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని ఆమె భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల నాయకులు జట్టి నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏసు బోధనలు అనుసరణీయం

అమరచింత: ఏసు క్రీస్తు ప్రబోధించిన సూక్తు లను ప్రతి ఒక్కరూ ఆచరించడంతో సమాజం లో ఉత్తమ మానవుడిగా ఎదుగుతామని పాస్టర్ హ్యాపిపాల్ అన్నారు. పట్టణంలోని ఎం బీ కర్మేల్ చర్చి ఆధ్వర్యంలో ఈనెల 12 నుంచి 17 వరకు జీఎల్ఎం ఆధ్వర్యంలో నిర్వహించిన బైబిల్ శిక్షణ తరగతుల కార్యక్రమానికి క్రైస్తవ విద్యార్థులు హాజరయ్యారు. పాఠశాలల సెలవు దినాల్లో విద్యార్థులకు ఇతర వ్యాప కాలపై దృష్టి మళ్లకుండా దేవుడి సన్నిధిలో ఉం టూ ప్రభు కీర్తనలు, ప్రవచనాలను తెలుసుకొని మంచి పౌరులుగా ఎదగాలన్న ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెల పారు. కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్లు బీఎస్ నవీన్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, అబ్ర హం, సంతోష్, అచ్యుత్, పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆత్మకూర్: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరయిన చెక్కులను బాధిత కుటుంబా లకు మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, బీఆ ర్ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్ అందజే శారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆత్మకూర్‌కు చెందిన ఇద్దరికి, మోట్లంపల్లికి చెందిన ఒక్కరికి చెక్కు లను అందించారు. అనారోగ్యంతో చికిత్స చేయించుకున్న వీరు ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డిని సంప్రదించడంతో సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేయించారని తెలిపారు.



'వేదిక'లతో వ్యవసాయం

- ప్రతి క్లస్టర్ కేంద్రంగా రైతువేదిక
- మంగళ, శుక్రవారాల్లో సమావేశాలు
- వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ రంగాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

దామరగిద్ద: మండలంలోని రైతువేదికలు వ్యవ సాయ అభివృద్ధికి, రైతులను తీర్చిదిద్దడంలో ఎంత గానో ఉపయోగపడుతున్నాయి. మొత్తంగా ఉన్న 8 క్లస్టర్ వేదికలలో సాగులో రైతులకు తలెత్తే సందేహా లను నివృత్తి చేయడంతో పాటు వ్యవసాయం, ఉద్యాన పంటల సాగు, వ్యవసాయ అనుబంధ అం శాలు, రైతు సంక్షేమ పథకాల అధికారులు అవ గాహన కల్పిస్తున్నారు.

మండలంలో మొత్తం 30 గ్రామ పంచాయతీల పరి ధిలో 27 రెవెన్యూ గ్రామాలున్నాయి. వీటిని ఎనిమిది క్లస్టర్‌లుగా ఏర్పాటు చేసి ఒక్కో ఏఈఓకు బాధ్యతలు అప్పగించారు. కంసాన్‌పల్లి, దామర గిద్ద, బాపన్‌పల్లి, లింగారెడ్డిపల్లి, కాన్‌కుర్తి, విఠల పూర్ అన్నసాగర్, లోకుర్తి క్లస్టర్ గ్రామాల్లో రైతువే దికలు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి జాన్‌సుధాకర్ ప్రత్యేక చొరవతో జిల్లా వ్యాప్తంగా



రైతు వేదికలో అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారులు(ఫైల్)

పలు రైతువేదికలకు అందించిన ప్రాజెక్టర్లలో కం సాన్‌పల్లి, అన్నసాగర్, దామరగిద్ద రైతు వేదికల్లో పంటల సాగు యాజమాన్య పద్ధతులు, మెలకు వలు యాంత్రిక సాగు, సస్యరక్షణ చర్యలు, ఉద్యాన పంటల సాగువంటి వాటిపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

రైతులకు మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రైతు వేదికలు ఎంతో సౌకర్యంగా ఉన్నాయి. క్లస్టర్ కేంద్రాల ద్వారా ప్రత్యేక రైతు సదస్సులు నిర్వహించడంతో రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారు. జిల్లా అధికారుల చొరవతో మూడు కేంద్రాల్లో ప్రాజెక్టర్లను ఏర్పాటు చేశాం. మం గళ, శుక్ర వారల్లో రైతు వేదికలతో పాటు క్షేత్రస్థాయిలోనూ రైతు సదస్సులను ఏర్పాటు చేస్తున్నాం. రైతులు మరింతగా సద్వినియోగం చేసుకోవాలి. –అరవింద్, వ్యవసాయ అధికారి, దామరగిద్ద

నిందితులపై చర్యలు తీసుకోవాలి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నారాయణపేట టౌన్ : నిజామాబాద్ జిల్లా కోటగి రిలో ఉపాధ్యాయుని కాలర్ పట్టుకొని, బలవంతం గా గుడికి తీసుకెళ్లి క్షమాపణ చెప్పించుకున్న నింది తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐ టీయూ, కేవీపీఎస్, డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యం లో తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. సీఐటీయూ జిల్లా కన్వీనర్ బాల్‌రాం, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహ్మద్ అలీ కేంద్రంలో బీజేపీ పాలనతో మైనార్టీలు, కవులు, రచయితలు, మేధావులు, దళితులు, స్త్రీలు, కమ్యూనిస్టులు తదితరులపై మతోన్మాద మూకలు దాడులు చేస్తున్నాయన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ నారాయణకు వినతిపత్రం అందజే శారు. నాయకులు హన్మంతు, షాహిత్, అశోక్, శం కర్ తదితరులు పాల్గొన్నారు.

22న పాదుకల ఊరేగింపు



నారాయణపేట రూరల్ : సద్గురు రూపరహిత అహింస యోగీశ్వర వరధర్మ మాతా మాణికేశ్వరీ అమ్మవారి పాదుకల ఊరేగింపు వాల్‌పోస్టర్‌ను మంగళవారం భక్త కమిటీ సభ్యులు ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. ఈనెల 22న ఆదివారం పట్టణంలోని భక్తమార్కండేయ దేవా లయం నుంచి పట్టణ పురవీధుల గుండా పగి డిమారి రోడ్డులోని వ్యాసాశ్రమం వరకు ఊరేగింపు ఉంటుందన్నారు. సోమవారం ఉదయం 5గంట లకు శివయ్యస్వామి చేతుల మీదుగా ప్రతిష్ఠాపన జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. బండి శివరాంరెడ్డి, సరాఫ్‌కృష్ణ, నికేతన్, హన్మంతు, సరాఫ్‌నాగరాజు, రామకృష్ణ, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొ న్నారు.

క్రీడల్లో ఉన్నతస్థాయికి ఎదగాలి

ధన్వాడ: పాతపల్లి గ్రామంలో బుధవారం నిర్వహిం చిన కబడ్డీ టోర్నమెంట్‌లో గెలిచిన విజేతలకు ప్రైజ్‌మనీ అందజేశారు. బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన చివరి మ్యాచ్‌లో ధన్వాడ గం గాభవానీ టీం, మరికల్ టీంలు పోటీపడగా, మరి కల్ టీం విజయం సాధించింది. విజేతలకు మం డల అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి రూ.10వేలను, ద్వితీయ బహుమతి రూ.5వేలను రాజేష్ అందజే శారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు ఆటలో ప్రతిభకనబరిచి ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. కృష్ణయ్య, తిరుమలేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

నారాయణపేట రూరల్ : పట్టణ శివారులోని శబరీ పీఠం సన్నిధానంలో నూతనంగా నిర్మిస్తున్న గణపతి ఆలయానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని భక్తబృందం సభ్యులు కాకర్ల భీమయ్య, జంగిటి వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం అక్కడ జరుగుతున్న పనులను పరిశీ లించారు. అనంతరం మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో పాత్రులు కావడం వల్ల స్వామివారి ఆశీర్వాదం లభిస్తుందన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి కృషి



ముల్కనూర్ సొసైటి చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న చైర్మన్‌లు

నర్వ: సహకార సంఘాలను మరింత అభివృద్ధి చేసేందుకు చలో ముల్కనూర్ కార్యక్రమం చేపట్టి నట్లు నర్వ పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయేతర అభివృద్ధి లావాదేవీలు చేపట్టి అభి వృద్ధి పథంలో నడుస్తున్న కరీంనగర్ జిల్లా ముల్క నూర్ సహకారం సంఘాన్ని ఉమ్మడి పాలమూరు జిల్లా సహకార సంఘం సభ్యులు మంగళవారం సందర్శించినట్లు ఆయన పేర్కొన్నారు. డీసీసీబీ చైర్మన్ నిజాంపాష నేతృత్వంలో సందర్శన చేపట్టా మన్నారు. ఈ సందర్భంగా రైస్‌మిల్లులు, పత్తిమి ల్లులు తదితరాలను సందర్శించామన్నారు. ముల్క నూర్ సంఘం స్థాపన, ప్రస్తుత అభివృద్ధి పనులను అక్కడి సభ్యులు వివరించారన్నారు. జిల్లా ఉపాధ్యా క్షులు కోరమోని వెంకటయ్య, ఆయా సహకార సం ఘాల చైర్మన్‌లు వెంకట్‌రెడ్డి, డాగి కృష్ణమూర్తి, సుద ర్శన్‌గౌడ్, ధన్వాడ వెంకట్‌రామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సభ్యత్వ నమోదు

దామరగిద్ద: తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ముమ్మరంగా సాగుతోంది. మండలంలోని ముస్తా పేట్ గ్రామంలో మంగళవారం చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు అంజిల య్యగౌడ్, ముస్తాపేట్ సర్పంచ్ లాలప్పలు మాట్లా డారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నిలబెట్టుకో వాలన్నారు. డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ నాయకులు కాశప్ప, గోవింద్ లాలప్పలు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని భగత్‌సిం గ్ నగర్‌లో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం మైనార్టీ కాలనీ వాసుల సమావేశం నిర్వహించారు. మైనార్టీ కాలనీ పోరాట సమితి అధ్యక్షుడు సాధిక్ అధ్యక్షత జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు కాశీనాథ్ మాట్లాడారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న వల్లంపల్లి శివారులో సర్వే నంబర్ 67 లో 350 మం దికి, సర్వే నంబర్ 48లో 650 మంది పేదలకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కరికి వంద గజాల స్థలాలు ఇచ్చి, సంబంధిత పత్రాలు అందిం చారని పేర్కొన్నారు. సొంతంగా నిర్మాణం చేసుకో వడానికి స్థోమత లేకపోవడంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇళ్లు నిర్మించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇచ్చినా ఇప్పటికీ నిర్మాణం కాలేదన్నారు. కాగా ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం డబుల్ ఇళ్లు నిర్మించి ఇస్తుందన్న ఆశతో పేదలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి ఇళ్లు నిర్మించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మహిమూద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాశీనాథ్

చీకటితో సావాసం చేస్తున్న నల్లగట్టు

మాగనూర్: మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన నల్లగట్టు మారెమ్మవ్వ దేవాలయ ప్రాంతం చీకటిలో మగ్గుతోంది. ఈ ప్రాంతంలో వీధి దీపాల నిర్వహణ లేకపోవడంతో రాత్రివేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అమ్మవారి ఆలయం సమీపంలో దాదాపుగా 20 వరకు వ్యాపార సము దాయాలు ఉంటాయని చుట్టు పక్కల వందల మం ది జీవనం సాగిస్తుంటారని వీధిలైట్లు లేకపోవడం తో రాత్రి సమయాల్లో దొంగతనాలు, ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పం చాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించడం లేదని అంటున్నారు. ఇప్పటికై నా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

క్రీడా మైదానాలకు స్థలాలు కరువు

అమరచింత: మండలంలోని సింగంపేట, చంద్ర నాయక్‌తండాల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో క్రీడా మైదానాల ఏర్పాటు చేయాలన్న లక్ష్యం అటకెక్కింది. రెవెన్యూ అధికారులు సింగంపే టలో ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేసినా.. ఆ స్థలం క్రీడా మైదానం ఏర్పాటుకు అనువుగా లేకపోవ డంతో క్రీడా మైదాన బోర్డును మహిళా సమాఖ్య భవనం ఎదుటటేర్పాటు చేశారు. చంద్రనాయక్ తండాలో ఎక్కడ ప్రభుత్వ స్థలం లేక పోవడంతో పట్టణ పరిధిలోకి వచ్చే వసతి గృహం మైదానం లో క్రీడా బోర్డును ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వ పరంగా క్రీడా మైదానం కోసం స్థలాన్ని కొనుగోలు చేసి చంద్రనాయక్‌తండాలోనే ఏర్పాటు చేయాలని తండావాసులు కోరుతున్నారు.

'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'

మహబూబ్‌నగర్ రూరల్: ఎస్సీ వర్గీకరణ విష యంలో బీజేపీ ఇచ్చిన మాట నిలబెట్టులేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కావలి కృష్ణయ్య అన్నారు. మంగళవారం జిల్లా బీజేపీ కార్యాల యంలో జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారిని కలిసి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టించి బిల్లుకు చట్టబద్ధత కల్పించేలా బీజేపీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఎస్సీలను ఏబీసీడీలుగా చేసి చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన బీజేపీ నేతలు ఇం తవరకు వర్గీకరణ గురించి పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కనీసం పార్లమెం ట్ సమావేశాలలో ప్రతిపక్ష నాయకులు ప్రస్తావిం చినా పట్టించుకోకుండా మాదిగ, మాదిగ ఉప కులాలను మోసం చేస్తున్నారని ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. కార్యక్రమంలో నాయకులు పోలే బాలయ్య, శ్రీరాములు, రాములు, కొండయ్య, బొక్కి రాములు, కొమ్ముగేరి కొండయ్య, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కోయిల్‌కొండ: మండలంలోని నక్కవానికుంట తండాలో పెండింగ్‌లో ఉన్న ఉపాధిహామీ కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కా ర్మిక సంఘం రాష్ట్ర నాయకులు రాము అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్న ఉపాధిహామీ కూలీ డబ్బులను కూలీలకు వెంటనే చెల్లించాలని, రెండు వందల రోజులకు పని పెంచి కుటుంబంలోని అందరికీ పని కల్పిం చాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధిహామీ కూలీల న్యాయమైన సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్య క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకట్రాములు, ఎదురింటి నర్సిములు, సుబాష్, శంకర్, వెంకటేష్ తదిత రులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలంటూ ధర్నా

కృష్ణా: గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేత నాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మం గళవారం ఎంపీడీఓ కార్యలయం ఎదుట ఐఎఫ్ టీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఏజీ బుట్టో మాట్లాడుతూ గత మూడు నెలలుగా కార్మికు లకు జీతాలు చెల్లించలేకపోవడం మూలంగా వారికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. అలాగే ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం రూ. 19, 500లకు పెంచాలని, ప్రతి కార్మికునికి బీమా సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించా లని, ప్రతిరోజు 8గంటల పనిదినం కల్పించాలని, ఆదివారం సెలవు దినంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీఓ విజయలక్ష్మికి డిమాండ్‌లతో కూడిన వినతి పత్రంను అందిం చారు. ఇందులో రమేష్, సురేందర్, వెంకటేష్, బస్వరాజ్‌గౌడ, మహాదేవ, రామప్ప, అంజప్ప, జిం దప్ప తదితరులు పాల్గొన్నారు.



ఎంపీఓకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నేత్రపర్వంగా ఎల్లమ్మతల్లి జాతర



పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

నారాయణపేట రూరల్ : పట్టణ శివారులోని కొం డారెడ్డి చెరువు దగ్గర వెలిసిన మపురే ఎల్లమ్మతల్లి జాతర ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరి గాయి. స్వకుళసాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక మరిగమ్మ దేవాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలు, భజన సంకీర్తనలతో ఊరేగించారు. అనంతరం కొండారెడ్డిచెరువు వద్ద ఉన్న ఆలయంలో అమ్మవారి మూల విరాట్‌కు పంచామృతాభిషేకం, అర్చన, మహామంగళహారతి తదితర పూజా కార్య క్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో భక్తులు, స్వకుళసాలి సమాజ్ పెద్దలు పాల్గొన్నారు.

'దళితబంధు'లో రాజకీయ జోక్యం తగదు

మాగనూర్: దళితబంధు పథకంలో రాజకీయ నాయకుల జోక్యం తగదని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఫిబ్రవరి 14న ఇందిరాపార్కు వద్ద జరగనున్న దం డోరా మహాధర్నా కరపత్రంను విడుదల చేశారు. పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కలెక్టర్ ద్వారానే జరపాలని డిమాండ్ చేశారు. పథకంలో జరిగిన అక్రమాలపై చర్యలు చేపట్టాలని అన్నారు. మహాధర్నాకు దళితులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బస్వరాజు, చెన్నప్ప, భీమేష్, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.



మహాధర్నా కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

శిక్షణ శిబిరం ముగింపు



ధన్వాడ: క్రీడాకారులకు మంచి భవిష్యతు ఉంటుం దని ఎస్ఐ రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సంక్రాతి సెలవులను పురస్కరించుకుని ఆసక్తి ఉన్న 80మం ది విద్యార్థులకు ఆటలపై నిర్వహించిన క్యాంపు ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ తదితర అంశాలలో మెలకువలపై అవగాహన కల్పించినట్లు వివరించారు. క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం లభిస్తుందని పేర్కొ న్నారు. రవికుమార్, రాము, తిరుమలేష్, బాల్‌రా జు, బాబు, సాయి, ప్రకాష్ పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్స్ అందజేత

మరికల్: మండల కేంద్రంలో జరుగుతున్న స్వామి వివేకానంద యువజన వారోత్సవాల సందర్భంగా క్రీడాకారులకు మంగళవారం వడ్ల బాల్‌రాజ్ తన సొంత ఖర్చులతో వాలీబాల్ కిట్స్‌ను అందజేశారు. మండలంలో వాలీబాల్‌ను ప్రోత్సహించేందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సం దర్భంగా దాతలు ముందుకు వచ్చి సాయం చేయడం ఆనందంగా ఉందని యువక మండలి అధ్యక్షులు రవికిరణ్ అన్నారు.



క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



మక్తల్‌లో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కార్మికులు

నారాయణపేట రూరల్ : జిల్లా రజకసంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి మంగళవారం క్యాంపు కార్యాల యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా జిల్లా కేం ద్రంలో మోడల్ దోబీ ఘాట్‌ను ఏర్పాటు చేస్తున్నా మని, త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రజకులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని, తనవంతుగా నియోజకవర్గంలోని రజకుల అభివృ ద్ధికి కృషిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో చంద్రశే ఖర్, బుచ్చన్న, బాలు, శరణప్ప, ఎల్లప్ప, వెం కటప్ప, రవితేజ, నరేష్, రఘువీర్, లలితమ్మ పాల్గొన్నారు.

మక్తల్: మున్సిపల్ కార్మికుల చేతుల మీదుగా డీటీ ఎఫ్ డైరీలు, క్యాలెండర్‌ను మక్తల్ పట్టణంలో ఆవి ష్కరణ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై డీటీ ఎఫ్ ముందు ఉంటుందని నాయకులు అన్నారు. జిల్లా అధ్యక్షురాలు హైమావతి, ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు. అదేవిధం గా మక్తల్ నియోజకవర్గానికి ఎస్ఆర్ఐ పోలీస్ చం ద్రశేఖర్‌రెడ్డి సొంత ఖర్చుతో ప్రచురితం చేసిన క్యాలెండర్లను కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఆనంద్‌గౌడ్, నారాయణ, కృష్ణారెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవలు మరువలేం

కోస్గి: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ సేవలు మరు వలేమని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి డీకే రాములు, పట్టణ అ ధ్యక్షుడు కుమ్మరి అంజి లయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ వ ర్ధంతిని పురస్కరిం చుకొని బుధవారం నియోజకవర్గ ప రిధిలోని అన్ని మండ లాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, నివాళులు అర్పించను న్నట్లు తెలిపారు. నాయకులు, కార్యక ర్తలు హాజరు కావాలని సూచించారు.